ఐకానిక్ బిల్డింగ్ ప్రారంభమెప్పుడో?

- జేఎన్‌టీయూలో రూ. 50 కోట్లతో నిర్మించిన గోల్డెన్ జూబ్లీ భవనం
- పనులు పూర్తయి.. విద్యా సంవత్సరం ప్రారంభమైనా నిరుపయోగంగానే!


ఐకానిక్ బిల్డింగ్

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీకి ఆర్ట్స్ కాలేజీ భవనం మాదిరిగా.. జేఎన్టీయూ హైదరాబాద్‌కు మరో ఐకానిక్ బిల్డింగ్‌ను నిర్మించారు. యూనివర్సిటీ ఏర్పాటై 50 ఏళ్ల(గోల్డెన్ జూబ్లీ) పూర్తయిన సందర్భంగా యూనివర్సిటీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి నిమిత్తం రూ. 50కోట్లతో గతేడాది అప్పటి వైస్‌చాన్స్‌లర్ కట్టా నర్సింహారెడ్డి హయాంలో నిర్మాణ పనులు చేపట్టారు. తన పదవీ కాలంలో పూర్తయ్యే(మే21)లోగా భవనాన్ని ప్రారంభించాలనే నర్సింహారెడ్డి ఆశ ఎన్నికలకోడ్ ఫలితంగా నెరవేరలేదు. వాస్తవానికి ఈ భవనంలో ప్రతి అంగుళం స్పేస్‌ను ఏయే విభాగాలకు కేటాయించాలో, ఏయే అంతస్థుల్లో ఎటువంటి సదుపాయాలు సమకూర్చాలో పక్కాగా ప్లాన్ చేసిన ఆయన కలలు నెరవేరకుండానే పదవీకాలం ముగిసింది. అప్పటినుంచి ఈ భవనాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. విద్యాసంవత్సరం ప్రారంభమయ్యేలోగా ప్రారంభిస్తారని విద్యార్థులు, ఆచార్యులు ఆశపడినా, రెగ్యులర్ వీసీ లేకపోవడం, ఇన్‌చార్జి వీసీ పట్టించుకోకపోవడంతో వారి ఆశలు నెరవేరలేదు.

భవనం ప్రణాళిక ఇదీ..

ఈ భవనంలోని ఒక్కో అంతస్థులో 17వేల చదరపు అడుగుల చొప్పున మొత్తం ఎనిమిది అంతస్థుల్లో కలిపి 1.36 లక్షల చదరపు అడుగుల స్పేస్ సిద్ధంగా ఉంది. ఐకానిక్ భవనాన్ని తొలుత.. ఇంటర్ డిసిప్లీనరీ అకడమిక్ రీసెర్చ్ అవసరాలకు వినియోగించాలని అధికారులు భావించారు. అయితే.. ఇందులోనే ఆదానీ కోనెక్స్ సంస్థ రూ. 5 కోట్లతో అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు నాడు జేఎన్‌టీయూతో ఒప్పందం చేసుకుంది. ఈ క్రమంలో డేటా సెంటర్ ఏర్పాటుకు ఒక అంతస్థును కేటాయించాలనుకున్నారు. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) సౌజన్యంతో బీటెక్ స్పేస్ టెక్నాలజీ కోర్సును జేఎన్‌టీయూ నిర్వహించాలని భావించింది. ఈ క్రమంలో మరొక అంతస్థును ఇస్రోకు కేటాయించాలని జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు అంగీకారానికి వచ్చారు. మిగిలిన ఆరు అంతస్థులను ఏవిధంగా వినియోగంలోకి తీసుకోవాలనే అంశంపై వర్సిటీ ఉన్నతాధికారులు పెద్ద కసరత్తే చేశారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో కొత్త కోర్సులు ప్రవేశపెట్టడంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆయా కోర్సుల నిర్వహణకు, లేబొరేటరీల ఏర్పాటుకు అవసరమైనన్ని తరగతి గదులు లేకపోవడంతో విద్యార్థులు, ఆచార్యులు ఇబ్బందులు పడుతున్నారు. కొత్త భవనం ప్రారంభిస్తే విద్యార్థులకు మరిన్ని మౌలిక సదుపాయాలు సమకూరతాయని వర్సిటీ అధికారులు భావిస్తున్నారు.

ఎన్నికల కోడ్ ముగిసినా..

మే నెలలో ఎన్నికల నియమావళి అమలులో ఉండడంతో భవనం ప్రారంభోత్సవానికి ఎన్నికల సంఘం అనుమతించలేదు. జూలై 13న జేఎన్‌టీయూలో జరిగిన ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాల సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన సందర్భంగా భవనాన్ని ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. శిలాఫలకాలను కూడా సిద్ధం చేశారు. చివరి నిమిషంలో ప్రొటోకాల్ సమస్యలు ఉత్పన్నం కావడంతో భవనాన్ని ప్రారంభించకుండానే ముఖ్యమంత్రి వెనుదిరిగారు. దీంతో భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఇన్‌చార్జి వీసీగా వ్యవహరిస్తున్న ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం.. ఆయనకున్న పలు అదనపు బాధ్యతల కారణంగా వర్సిటీ పాలనకు ఎక్కువ సమయం కేటాయించలేకపోతున్నారని, గోల్డెన్ జూబ్లీ భవనం ప్రారంభానికి నోచుకోకపోవడానికి ఇది కూడా ఒక కారణమని విద్యార్థి సంఘాల ప్రతినిధులు చెబుతున్నారు. భవనాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, జేఎన్‌టీయూకు రెగ్యులర్ వీసీని నియమించాలని డిమాండ్ చేస్తున్నారు.


ప్రదర్శనలో సందర్శకులు

ఆకట్టుకుంటున్న నేషనల్ సిల్క్ ఎక్స్‌పో

బంజారాహిల్స్, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): ఓ వైపు వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి... మరోవైపు పండుగల సీజన్... షాపింగ్ ప్రియులు తమకు కావాల్సిన వస్తువులను అన్ని చోట్ల తిరిగి కొనుగోలు చేయాలంటే ఇబ్బంది కర పరిస్థితి. ఈ నేపథ్యంలో అన్ని రకాల ఉత్పత్తులను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తు మాదాపూర్ శిల్పకళా వేదికలో సిల్క్ ఇండియా పేరిట ఏర్పాటు చేసిన వస్త్ర ప్రదర్శన మహిళలను ఆకట్టుకుంటుంది. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారి, బెంగాల్ కాటన్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ జాకెట్‌లు, లక్నోచికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జువెలరీ వంటివి మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దేశ వ్యాప్తంగా 14 నగరాలకు చెందిన చేనేతకారులు తమ ఉత్పత్తులను 70కి పైగా స్టాల్స్‌లో పెట్టి వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. ప్రదర్శన ప్రవేశం ఉచితమని, ఈ నెల 28 వరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

దళిత మహిళలు స్వయం శక్తితో ఎదగాలి

ఖైరతాబాద్, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను దళిత మహిళలు సద్వినియోగపరచుకొని ఆర్థికంగా ముందుకు వెళ్లాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్లు మన్నె శ్రీధర్ రావు, పి.బల్వంత్‌రావులు సూచించారు. ఖైరతాబాద్ వీర్‌నగర్‌లోని అంబేడ్కర్ కమ్యూనిటీ హాలులో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మాల మహిళలు స్వయం శక్తితో ఎదిగే విషయమై అవగాహన శిబిరం జరిగింది. కమిటీ మహిళా విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అంజలీదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహిళలు స్వశక్తితో ఎదిగే విషయమై కన్వీనర్లు వివరించారు. ప్రేరణ కేవలం 10 శాతమే ఉంటుందని, 90 శాతం కఠోర శ్రమ ఉంటేగాని ముందుకు వెళ్లలేమని గుర్తించాలని సూచించారు. ప్రతిభ, నైపుణ్యాలకు మహిళల్లో కొదవ లేదని, ఏ అవసరం ఉన్నా తాము సహాయం చేస్తామనే భరోసా ఇచ్చారు. ఇందులో కమిటీ కో కన్వీనర్ టి.రాజేష్, మునిస్వామి, మోహన్‌రావులు తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యం


లీలా సాయి కుమారి

ఖైరతాబాద్, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): ఓ యువతి అదృశ్యమైన సంఘటన ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఏఎస్‌ఐ శ్రీరాములు తెలిపిన వివరాల ప్రకారం... తూర్పు గోదావరి జిల్లాకు చెందిన దొడ్డి నూకరత్నం అనే మహిళ కొడుకు, కూతురుతో రెండేళ్లుగా చింతల బస్తీ ప్రేంనగర్‌లో నివసిస్తోంది. 20వ తేదీన ఆమె ప్రైవేటు ఉద్యోగానికి వెళ్లి వచ్చేసరికి ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న దొడ్డి లీలా సాయి కుమారి(19) కనిపించలేదు. దీంతో అంతటా వెతికినా ప్రయోజనం లేకపోవడంతో ఖైరతాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువ తి ఆచూకీ తెలిసి వారు ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తనను సంప్రదించాలని శ్రీరాములు తెలిపారు.

మరో సంఘటనలో వృద్ధుడు


ఉప్పలయ్య

ఖైరతాబాద్ గాంధీనగర్‌కు చెందిన పల్లెపు ఉప్పలయ్య (80) తన భార్య, మనవరాలితో కలిసి ఉంటున్నాడు. ఈ నెల 19వ తేదీన సాయంత్రం 4 గంటలకు బయటకు వెళ్లిన ఉప్పలయ్య ఎంతకూ తిరిగి రాకపోవడంతో అంతటా వెతికారు. ప్రయోజనం లేకపోవడంతో ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్‌లో మనవరాలు మౌనిక ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఏఎస్‌ఐ శ్రీరాములు తెలిపారు.

అక్రమంగా నల్లా కనెక్షన్ తీసుకున్న వారిపై కేసు

బంజారాహిల్స్, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా నల్లా కనెక్షన్ తీసుకొని మంచినీటిని ఉపయోగిస్తున్న నలుగురిపై కేసు నమోదు అయింది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10 గౌరీశంకర్‌కాలనీ కరీం ప్లాజాలో అక్రమ నల్లా కనెక్షన్‌లు ఉన్నట్టు జలమండలి అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు 21న అధికారులు తనిఖీలు చేయగా రెండు 15 ఎంఎం నల్లా కనెక్షన్‌లు అక్రమంగా ఉన్నట్టు గుర్తించారు. వెంటనే నల్లాలను సీజ్ చేశారు. నిర్వాహకులు అబ్దుల్ రహీం మరో ముగ్గురిపై జలమండలి మేనేజర్ శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు బీఎన్ఎస్ 326, 303, 3 పీడీపీపీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇస్రో విశ్రాంత ఉద్యోగినిపై దాడి

బంజారాహిల్స్, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): ఇస్రో విశ్రాంత ఉద్యోగినిపై ఓ తండ్రి, అతని కుమారుడు దుర్భాషలాడి దాడి చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 10లో నివాసముండే నజీమ్ రిజ్వానా ఇస్రోలో పనిచేసి రిటైరయ్యారు. భర్త మహ్మద్ హనీఫ్‌తో కలిసి నివాసముంటుంది. వీరి ఇంటి పక్కనే అక్బర్ శంశేరి అతని కుమారుడు అన్నాస్ శంశేరి తమ ఇంటి నిర్మాణ సామగ్రిని రిజ్వానా ఇంటి సమీపంలో వేసి అస్తవ్యస్తంగా చేస్తున్నారు. అయినప్పటికీ రిజ్వానా సుమారు రూ.75 వేలు ఖర్చు చేసి బాగు చేసుకుంది. ఈ నెల 21న కారు విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. అక్బర్, అన్నాస్ మరో ఇద్దరితో కలిసి వచ్చి రిజ్వానా, హనీఫ్ దంపతులను. దుర్భాషలాడి రాడ్‌తో దాడి చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్థల వివాదం పరిష్కరిస్తామని మోసం

బంజారాహిల్స్, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): ఐఏఎస్ అధికారితో పరిచయం ఉందని స్థల వివాదం పరిష్కరిస్తామని రూ.30 లక్షల మోసం చేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బంజారాహిల్స్‌కు చెందిన డాక్టర్ గెంటల్లా వాసంతి వైద్యురాలు. ఆమె తండ్రి హరినారాయణ 1980లో పట్వారి రాఘవరావు రూపొందించిన లే అవుట్‌లో ఓ ప్లాట్‌ను కొనుగోలు చేశారు. 2020 డిసెంబర్‌లో హరినారాయణ మరణించడంతో ఆయన భార్య, పిల్లలు హక్కు దారులు అయ్యారు. స్థలం ఎక్కడ ఉంది అనేది తెలుసుకునేందుకు పట్వారి రాఘవరావు వద్దకు వెళ్లారు. అయితే స్థలం వివాదాల్లో ఉందని అందుకు రూ.40 లక్షల ఖర్చు అవుతుందని చెప్పాడు. ఐఏఎస్ అధికారి నవీన్ మిట్టల్ సహాయంతో పరిష్కరిస్తానని చెప్పాడు. నమ్మిన వాసంతి మూడు దఫాలుగా రూ.30 లక్షలు చెల్లించింది. ఆ తరువాత నుంచి రాఘవరావు అతని మనుషులు ముఖం చాటేయడం మొదలు పెట్టారు. రోజులు గడుస్తున్నా పని ముందుకు వెళ్లలేదు. మోసపోయినట్టు గ్రహించిన ఆమె బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


గంజి కేదారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తలసాని

గంజి కేదారి లేనిలోటు పూడ్చలేనిది: ఎమ్మెల్యే తలసాని

సనత్‌నగర్, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కుల కోసం, ప్రజా సమస్యల పరిష్కారానికి గంజి కేదారి ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సనత్‌నగర్‌లోని నెహ్రూ నగర్ అధ్యక్షుడు గంజి కేదారి శనివారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని ఆదివారం సనత్‌నగర్ రాజరాజేశ్వరినగర్‌లోని వారి నివాసానికి వెళ్లి కేదారి పార్థీవ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడిగా, కాలనీ అధ్యక్షుడిగా, పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే వెంట డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, రాజేష్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

పంజాగుట్ట, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయులకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఏ.శరత్ యాదవ్, అధ్యక్షుడు డేగల శ్రీనివాస్ యాదవ్‌లతో కలిసి పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడున్న విద్యా వ్యవస్థలో ఎంబీఏ చదివిన విద్యార్థులు సైతం ఇంగ్లిషు పేపర్ చదవలేని స్థితిలో ఉన్నారన్నారు. అందుకే ఏ వృత్తిలో ఉన్నా అందులో నైపుణ్యం అవసరమన్నారు. మన మంతా ఒక శక్తిగా మారి మన వారికి మనం బాసటగా నిలవాలన్నారు. సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లాడి శరత్ యాదవ్ అన్నారు. 50 మంది ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేసి సన్మానించారు.



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న యాదవ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు శరత్ యాదవ్ తదితరులు

కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి జె.అరుణ్ కుమార్ యాదవ్, రాష్ట్ర కన్వీనర్ రవిచంద్ర యాదవ్, జితేంద్ర యాదవ్, టి.మహేష్ యాదవ్, బాలు యాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్ మేకల లలిత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షానికి కూలిన అపార్ట్‌మెంట్ ప్రహరీ

పంజాగుట్ట, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): ఉరుములు, మెరుపులతో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఖైరతాబాద్ ఆనంద్‌నగర్ కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్ ప్రహరీ కూలిపోయింది. భారీ వర్షానికి బంజారాహిల్స్ వైపు నుంచి బల్కాపూర్ నాలాలోకి వర్షం నీరు ఎక్కువగా రావడంతో నాలా సామర్థ్యానికి మించి రహదారి ఎత్తులో నీరు వేగంగా కింది వైపు ప్రవహించింది. దీంతో ఆనంద్ నగర్ కాలనీలో నాలా పక్కనే ఉన్న స్కై లైట్ అపార్ట్‌మెంట్ పార్కింగ్ ప్రదేశంలోకి నీరు చేరింది. వరద తాకిడికి ప్రహరీ కూలిపోయింది. దీంతో అక్కడే నిలిపి ఉంచిన కారు, నాలుగు ద్విచక్ర వాహనాలు నాలాలో పడిపోయాయి. అర్ధరాత్రి వర్షం తగ్గడంతో అపార్ట్‌మెంట్ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రహరీ పడిపోవడంతో పాటు కొంత భూమి కుంగడంతో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్, స్తంభం ప్రమాదకరంగా మారింది. ఆదివారం వాహనాల యజమానులే మనుషులను పెట్టుకుని కారు, ద్విచక్ర వాహనాలను నాలాలో నుంచి అతి కష్టం మీద పైకి చేర్చారు. ఆనంద్‌నగర్ కాలనీ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేష్ అక్కడికి చేరుకుని సిబ్బంది సహాయంతో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌ను అక్కడి నుంచి తాత్కాలికంగా తొలగించి, పక్కనే ఉన్న మరో ట్రాన్స్ ఫార్మర్ నుంచి విద్యుత్ సరఫరా ఇచ్చారు. ప్రహరీ కట్టిన తరువాత ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు.


ప్రహరీ కూలడంతో నాలాలో పడిన ద్విచక్ర వాహనాలు


కూన వెంకటేష్‌గౌడ్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న సనత్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోట నీలిమ

పేదల పెన్నిది.. కూన వెంకటేష్‌గౌడ్

బేగంపేట, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): పేదల పెన్నిది.. నిజమైన ప్రజానాయకుడు స్వర్గీయ కూన వెంకటేష్‌గౌడ్ అని పలువురు ప్రజాప్రతినిధులు కొనియాడారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తెలంగాణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కూన వెంకటేష్‌గౌడ్ దశదిన కర్మను కుటుంబ సభ్యులు గాజుల రామారంలోని కె.వి.ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, టి.డీ జనార్ధన్, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యేలు శ్రీశైలం గౌడ్, మర్రి శశిధర్‌రెడ్డి, గౌడ సంఘం నేత పల్లె లక్ష్మణ్‌గౌడ్, సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డా. కోట నీలిమ, కాంగ్రెస్ నేతలు విశాల్ సుధాం, అభిషేక్, షేక్ గౌస్‌తో పాటు సనత్‌నగర్, సికింద్రాబాద్, కుత్బుల్లాపూర్ ప్రాంతాలకు చెందిన అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కూన శ్రవణ్‌కుమార్ గౌడ్, కూన గౌరి శంకర్‌గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు, యువత

క్యాన్సర్‌పై అవగాహన

ఖైరతాబాద్, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్ వ్యాధితో బాధపడే టీనేజ్ యువతల ప్రత్యేక అవసరాలు తీర్చే టీనేజ్ అండ్ యంగ్ అడల్ట్స్ క్యాన్సర్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం క్యాన్సర్ అవగాహన పరుగు నిర్వహించారు. తెలంగాణ సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్, సంజీవయ్య పార్కు, ఖైరతాబాద్‌ల మీదుగా 5, 10, 15 కిలోమీటర్ల విభాగాలుగా ఈ పరుగును నిర్వహించారు. ఇందులో దాదాపు 50 మంది వైద్యులతో పాటు 30 మంది హైదరాబాద్ రన్నర్లు, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు. ఇందులో నిమ్స్ అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ మెహర్ లక్ష్మి, డాక్టర్ రచన, ఎంఎన్‌జె ఆస్పత్రి మెంటర్ డాక్టర్ రఘునాథ్‌రావు, ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి సీనియర్ మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ ఎంవీటీ కృష్ణ మోహన్, రన్నర్స్ కమ్యూనిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పంజాగుట్ట, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): ఎర్రమంజిల్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ఎన్నో సంవత్సరాల తరువాత కలుసుకున్న విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించి తమ అనుబంధాన్ని చాటుకున్నారు. 1969 నుంచి 2020 వరకు చదువుకున్న ఆరు వందలకు పైగా పూర్వ విద్యార్థులు ఇందులో పాల్గొని సందడి చేశారు. గురువులను గౌరవించడం సంతోషంగా ఉందని మాజీ ప్రధానోపాధ్యాయురాలు రోహిణి అన్నారు.


మందులు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, సెంట్రల్ జోన్ బీజేపీ అధ్యక్షుడు గౌతం రావు

ఫిలింనగర్‌లో ఉచిత వైద్య శిబిరం

బంజారాహిల్స్, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): ఫిలింనగర్ రౌంట్ టేబు ల్ పాఠశాలలో జూబ్లీహిల్స్ డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ విభాగాల్లో నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులను అందచేశారు. వైద్య శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, సెంట్రల్ జోన్ బీజేపీ అధ్యక్షుడు గౌతంరావు ప్రారంభించారు. అనంతరం రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నగర వ్యాప్తంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోజిరెడ్డి, శ్రీనివాస్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కాలనీ రిక్రియేషన్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు డాక్టర్ వైవై.రెడ్డి

ఏడాదికల్లా నూతన భవనం ప్రారంభిస్తాం

బంజారాహిల్స్, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే కాలనీ రిక్రియేషన్ సెంటర్ (ఎమ్మెల్యే కాలనీ క్లబ్) సర్వసభ్య సమావేశం ఆదివారం క్లబ్ ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ కార్యవర్గం పలు తీర్మానాలు చేసింది. క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ వైవై.రెడ్డి మాట్లాడుతూ వచ్చే జనరల్ బాడీ మీటింగ్ కల్లా నిర్మాణంలో ఉన్న క్లబ్‌కు అనుసంధానంగా నిర్మిస్తున్న మరో భవనాన్ని ప్రారంభించుకుంటామని తెలిపారు. అదే విధంగా నూతనంగా నిర్మించబోయే భవనంలో క్లబ్ సభ్యులతో పాటు సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు.

ఆకట్టుకున్న సంగీత కచేరి

పంజాగుట్ట, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): చెన్నైకి చెందిన శర్వాణీ సంగీత సభ ట్రస్ట్, నిహల్స్ మాతంగీ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఖైరతాబాద్ ఆనంద్‌నగర్ కాలనీ విజ్ఞాన సమితి సహకారంతో ఆదివారం రాత్రి ఆనంద్‌నగర్ కమ్యూనిటీ హాలులో శ్రీ త్యాగరాజస్వామి సంతతికి చెందిన సంగీత విద్వాంసుడు డాక్టర్ వి.వెంకట నాగరాజన్ సంగీత కచేరి ఆకట్టుకుంది, శ్రోతలను మంత్ర ముగ్ధులను చేశారు. రామరాజు దినకర్ వయొలిన్ తో,డాక్టర్ పి.శ్రీనివాస గోపాలన్ మృదంగంతో, బి.జనార్ధన్ ఘటంతో సహకరించారు. ఈ సందర్భంగా నిహాల్స్ మాతంగీ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ పిల్లలతో చేసిన నామ రామాయణం ఆడియో విజువల్ రిలీజ్ చేశారు.

కార్యక్రమంలో శర్వాణి సంగీత సభ ట్రస్ట్ కార్యదర్శి సూరి శ్రీవిలాస్, నిహల్, ప్రముఖ గాయకుడు రామాచారి, విజ్ఞాన సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సూరి వెంకటేశ్వర్లు, వీవీ సుజ్ఞాన్, ఆనంద్ నగర్ కాలనీ, పద్మావతినగర్ కాలనీ, వెంకటరమణ కాలనీ, నవీన్‌నగర్, తదితర ప్రాంతాలకు చెందిన సంగిత ప్రియులు, స్థానికులు పాల్గొన్నారు.


సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బోరబండ, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందే ఆర్థిక సాయంతో పేదలు మెరుగైన వైద్యం పొందవచ్చని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. ఆదివారం వీకర్ సెక్షన్ సైట్-3లో 7 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సీఎంఆర్ఎఫ్ చెకులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కృష్ణమోహన్, విజయ్‌కుమార్, బాబురావు, యుసుఫ్, బాబు నాయక్, రమేష్ యాదవ్, ఫైయాజ్ తదితరులు పాల్గొన్నారు.

రహ్మత్‌నగర్‌లో....

డివిజన్ పరిధిలోని కార్మికనగర్‌లో 8 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అందజేశారు. వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం చేయించుకొని పూర్తిగా కోలుకున్న వారికి చెక్కులను అందజేశామన్నారు. కార్యక్రమంలో చోటు, వినోద్, నాగరాజ్, రాకేష్, అరుణ్ పాల్గొన్నారు.


సీఐ ఎస్వీ శేఖర్‌కి రెండు నెలల వేతనం చెక్కును అందజేస్తున్న కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్

కానిస్టేబుల్ కుటుంబాన్ని ఆదుకుంటాం

- కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్

బోరబండ, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసుల పాత్ర మరువలేదని కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ అన్నారు. ఇటీవల మృతి చెందిన కానిస్టేబుల్ ఎం.సాయికుమార్ సంతాప సభ సైట్-2 సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కమూనిటి హాల్లో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ బాబా సాయికుమార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లుర్పించారు. అనంతరం కానిస్టేబుల్ ఎం.సాయి కుమార్ కుటుంబానికి కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ రెండు నెలల వేతనం విరాళంగా ప్రకటించి బోరబండ సీఐ ఎస్వీ శేఖర్‌కి చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు సాయికుమార్ సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో సమాజ్‌వాదీ పార్టీకి మంచి అవకాశాలు

బంజారాహిల్స్, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో సమాజ్‌వాదీ పార్టీకి రాజకీయంగా మంచి అవకాశాలున్నాయని సోషల్ యాక్టివిస్ట్, ఎనలిస్ట్ దండుబోయిన నిత్య కళ్యాణ్ యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్‌కు చెందిన ఆయన ఆదివారం లక్నోలో యూపీ మాజీ ముఖ్యమంత్రి, సమాజవాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా భారీ ఎత్తున స్థానాలు గెలుచుకొని అధికారాన్ని కైవసం చేసుకుంటుందని అన్నారు.

దగ్గు, జలుబు, జ్వరమా...

అప్రమత్తంగా ఉండాలి

● లాలాగూడ రైల్వే ఆస్పత్రి పల్మనాలజిస్ట్ డాక్టర్ వేదరణ్య



చిలకలగూడ, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురుస్తున్న వర్షాలకు వాతావరణంలో పలు మార్పులు వచ్చాయి. వాయుకాలుష్యంతో సీజన్ వ్యాధులు ప్రబలుతున్నాయి. దగ్గు, జ్వరం, శ్వాసకోస తదితర వ్యాధులతో ప్రజలు చికిత్స కోసం ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. ఇంట్లో ఒకరి దగ్గు, జ్వరం వస్తే కుటుంబంలోని సభ్యులందరి సోకే అవకాముంది. ఈ నేపథ్యంలో సీజన్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లాలాగూడ కేంద్రీయ రైల్వే ఆస్పత్రి పల్మనాలజిస్ట్ డాక్టర్ వేదరణ్య సూచిస్తున్నారు. 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో డాక్టర్ వేదరణ్య పలు సూచనలు సలహాలు చేశారు.

ఆంధ్రజ్యోతి: సీజన్‌లో వ్యాధుల బారిన పడకుండా ప్రజలు ఏం చేయాలి?
డాక్టర్: ప్రస్తుతం వర్షాకాలంలో సాధారణంగా దగ్గు, జలుబు చేస్తుంది. శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉంటుంది. అజాగ్రత్తగా ఉంటే గుండె జబ్బులకు దారి తీసే అవకాశముంది. అస్తమా తదితర వ్యాధులతో బాధపడే వారు ఇన్‌హెలర్ వాడాలి. అప్పటికి తగ్గకపోతే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలి

ఆంధ్రజ్యోతి: చిన్న పిల్లలు ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి
డాక్టర్: చిన్నపిల్లలో రోగనిధక శక్తి కొంత తక్కువగా ఉంటుంది. వాతారణం చల్లగా ఉన్నప్పుడు వారికి దగ్గు, జలుబు చేస్తుంది. ఆవిరి పట్టడం వలన కొంత ఉపశనం లభిస్తుంది. వేడి నీళ్లల్లో పసుపు వేసుకుని ఆవిరి పీల్చడం చాలా మంచిది. దగ్గు, జలుబుతో బాధపడుతున్న పిల్లలను స్కూల్‌కి పంపించవద్దు. క్లాస్‌లో పిల్లలందరికి అంటుకునే అవకాశాలు ఎక్కువగా వున్నాయి. చల్లటి పదార్ధాలు ఐస్‌క్రీమ్, కూల్ డ్రింక్స్ వంటి వాటికి దూరంగా వుంచాలి.

ఆంధ్రజ్యోతి: ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి
డాక్టర్: జలుబు, దగ్గును అశ్రద్ధ చేయొద్దు. న్యూమెనియాకి దారి తీసే అవకాశాలు అధికంగావున్నాయి. వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలి. వ్యాధి బాగా ముదిరిపోయిన తరువాత మాదగ్గకి వస్తుంటారు. ప్రారంభ దశలోనే తగు జాగ్రత్తలు తీసుకుని త్వరగా నయం అవుతుంది.

ఆంధ్రజ్యోతి: శ్వాసకోస సమస్యలు ఎందుకు వస్తాయి?
డాక్టర్: సిగరెట్లు, బీడీలు తాగడం, పొగ పీల్చడం గుట్కాలు నమలడం వలన శ్వాసకోసం సంబంధిత వ్యాధులు వస్తాయి. దీర్ఘకాలంగా సిగరెట్లు, బీడీలు తాగేవారు శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఆంధ్రజ్యోతి: ఎటువంటి పరీక్షలు చేయించుకోవాలి
డాక్టర్: శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు బ్రాంకోస్కోపి, ఎండోస్కోపీ పరీక్షలు చేయించుకోవాలి. లాలాగూడ కేంద్రీయ రైల్వే ఆస్పత్రిలో శ్వాశకోశ వ్యాధులతో బాధపడే రోగులకు పరీక్షలు చేయడానికి అవసరమైన అన్ని సదుపాయాలు ఉన్నాయి. రోగులు మెరుగైన వైద్యం అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: వర్షాకాలంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి
డాక్టర్: సాధ్యమైనంత వరకు వానలో తడకుండా ఉండాలి. దగ్గు, జలుబు చేసినప్పుడు తమ వెంట ఖర్చీప్ ఉంచుకోవాలి. చల్లటి పదార్థాలను తీసుకోవద్దు. నీటిని గోరు వెచ్చగా వేడి చేసి తరచూ తాగుతుండాలి. దగ్గు, జలుబు, జ్వరం తీవ్రంగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

లడ్డూ వివాదం బాధాకరం



వల్లారపు శ్రీనివాస్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): పరమ పవిత్రమైన తిరుపతి లడ్డూ వివాదం అత్యంత బాధాకరమని తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్ అన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో కీలక సూత్రధారిగా వ్యవహరించిన ఏపీ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి శిక్ష అనుభవించిక తప్పదని ఆయన అన్నారు. పాలించే వారికి పాప భీతి ఉండాలని, అర్హతలేని వారిని తిరుమల వెంకన్న గుడిలో నియమించడం ద్వారా జగన్ అన్ని పాపాలకు తెర లేపారని ఆయన ఆదివారం ఓ ప్రకటనలో విమర్శించారు. హిందువుల మనోభావాలను దెబ్బ తీసేలా పవిత్రమైన లడ్డూ తయారీలో జంతు కొవ్వును వాడడం దురదృష్టకరమని అన్నారు. విషయం తెలుసుకున్న యావత్ ప్రపంచం దిగ్భ్రాంతికి గురైందన్నారు. ఆ షాక్ నుంచి ఇప్పటికీ భక్తజనం కోలుకోలేకపోతున్నారని పేర్కొన్నారు.

తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యిపై

హెచ్చార్సీకి 'జనతెలంగాణ రైట్స్' ఫిర్యాదు



మెయిల్ ద్వారా చేసిన ఫిర్యాదు

రాంగోపాల్‌పేట్, సెప్టెంబర్ 22, (ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో శ్రీవేంకేశ్వరస్వామి భక్తులకు అందజేస్తున్న లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి, జంతువులు కొవ్వులను వాడడం వలన హిందువులు మనోభావాలు దెబ్బతిన్నాయని జనతెలంగాణ రైట్స్ సొసైటీ ఆవేదన వ్యక్తం చేసింది. టీటీడీ లడ్డూ వివాదం, ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదివారం జాతీయ మానవ హక్కుల కమిషన్(హెచ్చార్సీ) చైర్‌పర్సన్‌కు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు జన తెలంగాణ రైట్స్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు వడ్డేం శ్యామ్ పేపర్ కట్టింగ్స్, టీవీ క్లిపింగ్స్‌తో కూడిన ఫిర్యాదును రాష్ట్రపతి, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్, అంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఆ రాష్ట్ర గవర్నర్, జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్‌కు మెయిల్ ద్వారా పంపారు.



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

గంజి కేదారి మృతి తీరని లోటు

సనత్‌నగర్, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కుల కోసం, ప్రజా సమస్యల పరిష్కారానికి గంజి కేదారి ఎంతో కృషి చేశారని, ఆయన మృతి తీరని లోటని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ నెహ్రూనగర్ కాలనీ అధ్యక్షుడు గంజి కేదారి శనివారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని ఆదివారం రాజరాజేశ్వరినగర్‌లోని వారి నివాసానికి వెళ్లి కేదారి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడిగా, కాలనీ అధ్యక్షుడిగా, పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గంజి కేదార్ ఎనలేని సేవలు అందించారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్‌రెడ్డి, నాయకులు సురేష్‌గౌడ్, రాజేష్ తదితరులు ఉన్నారు.

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, సెప్టెంబర్ 22(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాను. ఈ ఘటన ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ పండరీ తెలిపిన వివరాల ప్రకారం ఘట్‌కేసర్-బీబీనగర్ రైల్వేస్టేషన్ మార్గధ్యంలో గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి చనిపోయాడని స్థానికుల ద్వారా సమాచారం అందింది. రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ పండరీ తెలిపారు.

2047 నాటికి ప్రపంచంలోనే అగ్రగామిగా భారత్

బీజేపీ సభ్యత్వ నమోదులో ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ



మధురానగర్‌లో ప్రజలకు సభ్యత్వం అందజేస్తున్న డీకే అరుణ

బౌద్ధనగర్, సెప్టెంబర్ 22(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా నిలుస్తుందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. అందుకోసం ప్రధాని మోదీ దేశాభివృద్ధికోసం నిరంతరం పాటుపడుతున్నారని ఆమె పేర్కొన్నారు. సీతాఫల్‌మండి డివిజన్ మధురానగర్‌కాలనీలో బీజేపీ యువ నాయకురాలు మేకల కీర్తిహర్షకిరణ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో డీకే అరుణ, మహాకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. స్థానికంగా ఇంటింటికి వెళ్లి ప్రజలతో బీజేపీ సభ్యత్వ నమోదును చేయించారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ భారతదేశంలో అతిపెద్దసభ్యత్వం కలిగిన పార్టీ బీజేపీయేనన్నారు. యువకులు, మహిళలు, అందరూ స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్‌ను నిర్మించాలనే లక్ష్యంతో 'వన్‌నేషన్ వన్ ఎలక్షన్'ను తీసుకొస్తున్నారని తెలిపారు. దేశ రక్షణ, అభివృద్ధి పాటుపడుతున్న ప్రధాని మోదీని ప్రతిపక్షాలు విమర్శించటం సమంజసం కాదన్నారు. సికింద్రాబాద్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగటంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి వందే వరుణ్, మాజీ కార్పొరేటర్ మేకల సుజాత, జిల్లా సభ్యత్వ కన్వీనర్ కనకట్ల హరి, డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వరరావు, ఓబీసీ రాష్ట్ర కోశాధికారి ఆకారం రమేష్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అనితా, డివిజన్ అధ్యక్షురాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

బౌద్ధనగర్ డివిజన్‌లో..

బౌద్ధనగర్ డివిజన్‌లో ఆదివారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బస్తీవాసులు, వ్యాపారవేత్తలతో సెల్‌ఫోన్ ఆన్‌లైన్ దార్వా సభ్యత్వాలను నమోదు చేయించారు. గతంలో బౌద్ధనగర్ డివిజన్లో 4,500మంది సభ్యులుండగా, ఆ సారి 10 వేల మంది సభ్యత్వం తీసుకునేలా చేస్తామని రవిప్రసాద్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సాయిదత్తు, నేతి సత్యనారాయణ, ఎస్ఎస్.అజయ్‌నాయుడు, సురేష్ వేణుగోపాల్, ఎం.వి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పిస్తున్న రామకృష్ణ

వికసిత భారత్ కోసం బీజేపీలో చేరండి

మారేడుపల్లి, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): వికసిత భారత్ కోసం సభ్యత్వం తీసుకుని బీజేపీని బలోపేతం చేయాలని ఆ పార్టీ నాయకుడు, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ జే రామకృష్ణ పిలుపునిచ్చారు. బీజేపీ సదస్యత అభియాన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం కంటోన్మెంట్ వార్డ్5లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో పర్యటిస్తూ బీజేపీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజలకు వివరించి సభ్యత్వాలు అందజేశారు. బీజేపీ కార్యకర్తలకు సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ... దేశ రక్షణ కోసం పాటుపడుతున్న బీజేపీకి మద్దతుగా నిలవడానికి ప్రతీ ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. 88000 02024 ఫోన్ నంబర్‌కి మిస్డ్ కాల్ ఇచ్చి తమ వివరాలు ఎలా నమోదు, సభ్యత్వం కార్డును ఎలా తీసుకోవాలనే దానిపై బీజేపీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు.



అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప

పేదల పెన్నిది.. కూన వెంకటేష్ గౌడ్

బేగంపేట, సెప్టెంబరు 22 (ఆంధ్రజ్యోతి): పేదల పెన్నిది.. నిజమైన ప్రజానాయకుడు స్వర్గీయ కూన వెంకటేష్‌గౌడ్ అని పలువురు ప్రజాప్రతినిధులు కొనియాడారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తెలంగాణ తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత కూన వెంకటేష్‌గౌడ్ దశదిన కర్మను కుటుంబ సభ్యులు గాజుల రామారంలోని కె.వి.ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్యే వివేకానందగౌడ్, టి.డీ జనార్దన్, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యేలు శ్రీశైలం గౌడ్, మర్రి శశిధర్‌రెడ్డి, గౌడ సంఘం నేత పల్లె లక్ష్మణ్‌గౌడ్, సనత్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డా. కోట నీలిమ, కాంగ్రెస్ నేతలు విశాల్ సుధాం, అభిషేక్, షేక్ గౌస్‌తో పాటు సనత్‌నగర్, సికింద్రాబాద్, కుత్బుల్లాపూర్ ప్రాంతాలకు చెందిన అభిమానులు హాజరై కూన వెంకటేశ్ గౌడ్ చిత్ర పటానికి పూలమాల నివాళులర్పించారు. కార్యక్రమంలో కూన శ్రవణ్‌కుమార్‌గౌడ్, గౌరి శంకర్‌గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



సంకీర్తనలు

మహేంద్రహిల్స్‌లోని జగన్నాథ (గోశాల) ఆలయంలో ఆదివారం సంకీర్తన భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు భజనలు చేస్తూ సంకీర్తనలు, ఆధ్యాత్మిక పాటలు పాడారు. కొవ్వూరు గుడియ మఠ్ వామన్ ప్రభువు, భక్తిప్రభవ మహావీర్, (మధూర వృందావన్) భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.

- (అడ్డగుట్ట - ఆంధ్రజ్యోతి)

గుండెపోటుతో ప్రైవేట్ ఉద్యోగి మృతి

బర్కత్‌పుర, సెప్టెంబర్ 22 (ఆంజ్యోతి): గుండెపోటుతో ప్రైవేట్ ఉద్యోగి మృతిచెందాడు. కాచిగూడ పీఎస్ అడ్మిన్ ఎస్ఐ కె. సుభాష్ తెలిపిన వివరాల ప్రకారంలో.. బర్కత్‌పుర సత్యానగర్‌లో నివసిస్తున్న మనీష్‌కుమార్ (24) ప్రైవేట్ ఉద్యోగి. ఆదివారం ఉదయం ఛాతిలో నొప్పి రావడంతో ఇంటి సమీపంలో పడిపోయాడు. కుటుంబ సభ్యులు బర్కత్‌పురలో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మనీష్‌కుమార్ మృతిపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పికెట్ పార్కు..

జలమయం

చిన్నపాటి వర్షానికే మోకాలు లోతు నీరు



శనివారం కురిసిన వర్షానికి సికింద్రాబాద్ శ్రీకార్ ఉపకార్ చౌరస్తాలోని కంటోన్మెంట్ పికెట్ పార్కు జలమైయమైనది. మోకాలు లోతు వర్షపు నీరు నిలవడంతో ఆదివారం ఉయదం పార్కుకు వచ్చిన వాకర్స్ నిరాశతో వెనుతిరిగి వెళ్లారు. చిన్నపాటి వర్షం కురిసినా వరదనీరు లోతట్టు ప్రాంతంలో ఉన్న ఈ పార్కులోకి చేరుతుంది. దాంతో వారం రోజుల పాటు అందుబాటులో ఉండడం లేదని వాకర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్కు పక్కనే ఉన్న మెట్రోలో ప్రయాణించే ప్రయాణికులు కొంతసేపు ఇక్కడ సేద తీరుతుంటారు. సీనియర్ సిటిజన్‌లు, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పార్కులోకి వర్షపు నీరు చేరకుండా శాశ్వత పరిష్కారానికి కంటోన్మెంట్ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

- మారేడుపల్లి, సెప్టెంబర్ 22(ఆంధ్రజ్యోతి)

ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న యాదవ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు శరత్ యాదవ్

పంజాగుట్ట, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయులకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఏ.శరత్ యాదవ్, అధ్యక్షుడు డేగల శ్రీనివాస్ యాదవ్‌లతో కలిసి పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడున్న విద్యా వ్యవస్థలో ఎంబీఏ చదివిన విద్యార్థులు సైతం ఇంగ్లిష్ చదవలేని స్థితిలో ఉన్నారన్నారు. అందుకే ఏ వృత్తిలో ఉన్నా అందులో నైపుణ్యం అవసరమన్నారు. మన మంతా ఒక శక్తిగా మారి మన వారికి బాసటగా నిలవాలన్నారు. సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లాడి శరత్ యాదవ్ అన్నారు. 50 మంది ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి జె.అరుణ్ కుమార్ యాదవ్,రాష్ట్ర కన్వీనర్ రవిచంద్ర యాదవ్, జితేంద్ర యాదవ్, టి.మహేష్ యాదవ్, బాలు యాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్ మేకల లలిత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్రెడిట్ కార్డు ఇన్సూరెన్స్ పేరుతో మోసం

● రూ.1.13 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): క్రెడిట్ కార్డు ఇన్సూరెన్స్ తీసుకుంటే అనేక లాభాలు ఉంటాయని సైబర్ నేరగాళ్లు నమ్మించి మోసం చేశారు. నగరానికి చెందిన ప్రైవేట్ ఉద్యోగి క్రెడిట్ కార్డు తీసుకున్నాడు. అతడికి 6296857591 నంబర్ నుంచి ఫోన్ చేసిన సైబర్ నేరగాడు క్రెడిట్ కార్డు ఇన్సూరెన్స్ గురించి వివరించాడు. ఇన్సూరెన్స్ తీసుకోవాలంటే క్రెడిట్ కార్డు వివరాలు కావాలని చెప్పాడు. బాధితుడి కార్డు వివరాలతోపాటు సీవీవీ నంబర్‌ను కూడా చెప్పాడు. క్రెడిట్ కార్డు ఇన్సూరెన్స్ అప్లికేషన్ అంటూ వాట్సాప్‌లో లింక్ పంపించి మొబైల్‌ను హ్యాక్ చేశాడు. మొబైల్ హ్యాక్ అయిన తర్వాత వచ్చిన ఓటీపీలతో రెండుసార్లు క్రెడిట్ కార్డు నుంచి రూ.1,13,239 కాజేశాడు. విషయం తెలుసుకున్న బాధితుడు బ్యాంక్ అధికారులను సంప్రదించగా, తాము ఎలాంటి లింక్‌లు పంపలేదని, ఇది సైబర్ నేరగాళ్ల పని అని చెప్పారు. మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

అక్రమంగా నల్లా కనెక్షన్ తీసుకున్న వారిపై కేసు

బంజారాహిల్స్, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా నల్లా కనెక్షన్ తీసుకొని మంచినీటిని ఉపయోగిస్తున్న నలుగురిపై కేసు నమోదు అయింది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10 గౌరీశంకర్‌కాలనీ కరీం ప్లాజాలో అక్రమ నల్లా కనెక్షన్ ఉన్నట్టు జలమండలి అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈనెల 21న అధికారులు తనిఖీ చేయగా రెండు 15 ఎంఎం నల్లా కనెక్షన్‌లు అక్రమంగా ఉన్నట్టు గుర్తించి సీజ్‌చేశారు. నిర్వాహకులు అబ్దుల్ రహీం మరో ముగ్గురిపై జలమండలి మేనేజర్ ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు బీఎన్ఎస్ 326, 303, 3 యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు.

ఇస్రో విశ్రాంత ఉద్యోగినిపై దాడి

బంజారాహిల్స్, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): ఇస్రో విశ్రాంత ఉద్యోగినిపై ఓ తండ్రి, అతని కుమారుడు దుర్భాషలాడి దాడి చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 10లో నివాసముండే నజీమ్ రిజ్వానా ఇస్రోలో పనిచేసి రిటైరయ్యారు. భర్త మహ్మద్ హనీఫ్‌తో కలిసి నివాసముంటుంది. వీరి ఇంటి పక్కనే అక్బర్ శంశేరి అతని కుమారుడు అన్నాస్ శంశేరి తమ ఇంటి నిర్మాణ సామగ్రిని రిజ్వానా ఇంటి సమీపంలో వేసి అస్తవ్యస్తంగా చేస్తున్నారు. అయినప్పటికీ రిజ్వానా సుమారు రూ.75 వేలు ఖర్చు చేసి బాగు చేసుకుంది. ఈ నెల 21న కారు విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. అక్బర్, అన్నాస్ మరో ఇద్దరితో కలిసి వచ్చి రిజ్వానా, హనీఫ్ దంపతులను దుర్భాషలాడి రాడ్‌తో దాడి చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

స్థల వివాదం పరిష్కరిస్తామని మోసం

బంజారాహిల్స్: స్థల వివాదం పరిష్కరిస్తామని రూ.30 లక్షల మోసం చేసిన వారిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బంజారాహిల్స్‌కు చెందిన డాక్టర్ గెంటల్లా వాసంతి వైద్యురాలు. ఆమె తండ్రి హరినారాయణ 1980లో పట్వారి రాఘవరావు రూపొందించిన లే అవుట్‌లో ఓ ప్లాట్‌ను కొనుగోలు చేశారు. 2020 డిసెంబర్‌లో హరినారాయణ మరణించడంతో, స్థలం ఎక్కడ ఉందో తెలుసుకునేందుకు పట్వారి రాఘవరావు వద్దకు వెళ్లారు. అయితే స్థలం వివాదాల్లో ఉందని అందుకు రూ.40 లక్షల ఖర్చు అవుతుందని చెప్పాడు. ఐఏఎస్ అధికారితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని చెప్పాడు. నమ్మిన వాసంతి మూడు దఫాలుగా రూ.30 లక్షలు చెల్లించింది. తరువాత నుంచి రాఘవరావు అతని మనుషులు ముఖం చాటేయడం మొదలు పెట్టారు. మోసపోయినట్టు గ్రహించిన డాక్టర్ వాసంతి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఐకానిక్ బిల్డింగ్ ప్రారంభమెప్పుడో..?

● జేఎన్‌టీయూలో రూ.50 కోట్లతో నిర్మించిన గోల్డెన్‌జూబ్లీ భవనం

● పనులు పూర్తయి 4 నెలలైనా.. విద్యా సంవత్సరం ప్రారంభమై 3 నెలలైనా నిరుపయోగంగానే



నిరుపయోగంగా మారిన ఐకానిక్ బిల్డింగ్

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీకి ఆర్ట్స్ కాలేజీ భవనం మాదిరిగా.. జేఎన్టీయూ హైదరాబాద్‌కు మరో ఐకానిక్ బిల్డింగ్‌ను నిర్మించారు. యూనివర్సిటీ ఏర్పాటై 50 ఏళ్ల(గోల్డెన్ జూబ్లీ) పూర్తయిన సందర్భంగా యూనివర్సిటీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి నిమిత్తం రూ.50కోట్లతో గతేడాది అప్పటి వైస్‌చాన్స్‌లర్ కట్టా నర్సింహారెడ్డి హయాంలో నిర్మాణ పనులు చేపట్టారు. తన పదవీ కాలంలో పూర్తయ్యే(మే21)లోగా భవనాన్ని ప్రారంభించాలనే కట్టా నర్సింహారెడ్డి ఆశ ఎన్నికలకోడ్ ఫలితంగా నెరవేరలేదు. వాస్తవానికి ఈ భవనంలో ప్రతి అంగుళం స్పేస్‌ను ఏయే విభాగాలకు కేటాయించాలో, ఏయే అంతస్తుల్లో ఎటువంటి సదుపాయాలు సమకూర్చాలో పక్కాగా ప్లాన్ చేసిన మాజీ వీసీ కలలు నెరవేరకుండానే ఆయన పదవీకాలం ముగిసింది. అప్పట్నుంచీ ఎంతో విలువైన ఈ భవనాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. విద్యాసంవత్సరం ప్రారంభమయ్యేలోగా ప్రారంభిస్తారని విద్యార్థులు, ఆచార్యులు ఆశపడినా, రెగ్యులర్ వీసీ లేకపోవడం, ఇన్‌చార్జ్ వీసీ పట్టించుకోక పోవడంతో వారి ఆశలు నెరవేరలేదు.


భవనం ప్రణాళిక ఇదీ..

ఈ భవనంలోని ఒక్కో అంతస్తులో 17వేల చదరపు అడుగుల చొప్పున మొత్తం ఎనిమిది అంతస్తుల్లో కలిపి 1.36లక్షల చదరపు అడుగుల స్పేస్ సిద్ధంగా ఉంది. ఐకానిక్ భవనాన్ని తొలుత.. ఇంటర్ డిసిప్లినరీ అకడమిక్ రీసెర్చ్ అవసరాలకు వినియోగించాలని అధికారులు భావించారు. అయితే.. ఇందులోనే అదానీ కోనెక్స్ సంస్థ రూ.5కోట్లతో అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు నాడు జేఎన్‌టీయూతో ఒప్పందం చేసుకుంది. ఈ క్రమంలో డేటా సెంటర్ ఏర్పాటుకు ఒక అంతస్తును కేటాయించాలనుకున్నారు. అలాగే, భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) సౌజన్యంతో బీటెక్ స్పేస్ టెక్నాలజీ కోర్సును జేఎన్‌టీయూ నిర్వహించాలని భావించింది. ఈ క్రమంలో మరొక అంతస్తును ఇస్రోకు కేటాయించాలని జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు అంగీకారానికి వచ్చారు. మిగిలిన ఆరు అంతస్తులను ఏవిధంగా వినియోగంలోకి తేవాలనే అంశంపై వర్సిటీ ఉన్నతాధికారులు పెద్ద కసరత్తే చేశారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో కొత్త కోర్సులు ప్రవేశపెట్టడంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆయా కోర్సుల నిర్వహణకు, ల్యాబొరేటరీల ఏర్పాటుకు అవసరమైనన్ని తరగతి గదులు లేకపోవడంతో విద్యార్థులు, ఆచార్యులు ఇబ్బందులు పడుతున్నారు. కొత్త భవనం ప్రారంభిస్తే విద్యార్థులకు మరిన్ని మౌలిక వసతులు సమకూరుతాయని వర్సిటీ అధికారులు భావిస్తున్నారు.

ఎన్నికల కోడ్ ముగిసి మూణ్ణెల్లయినా..

గత మే నెలలో రాష్ట్రంలో ఎన్నికల నియమావళి అమలులో ఉండడంతో జేఎన్‌టీయూలో ఐకానిక్ బిల్డింగ్ ప్రారంభోత్సవానికి ఎన్నికల సంఘం అనుమతించలేదు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఈ భవనాన్ని ప్రారంభించాలని ఉన్నతాధికారులు భావించారు. అయితే, గత జూలై 13న జేఎన్‌టీయూలో జరిగిన ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాల సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన సందర్భంగా భవనాన్ని ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు శిలాఫలకాలను కూడా సిద్ధం చేశారు. చివరి నిమిషంలో ప్రోటోకాల్ సమస్యలు ఉత్పన్నం కావడంతో రూ.50కోట్ల విలువైన భవనాన్ని ప్రారంభించకుండానే ముఖ్యమంత్రి వెనుదిరిగారు. దీంతో భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఇన్‌చార్జ్ వీసీగా వ్యవహరిస్తున్న ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం.. ఆయనకున్న పలు అదనపు బాధ్యతల కారణంగా వర్సిటీ పాలనకు ఎక్కువ సమయం కేటాయించలేకపోతున్నారని, గోల్డెన్ జూబ్లీ భవనం ప్రారంభానికి నోచుకోక పోవడానికి ఇది కూడా ఒక కారణమని విద్యార్థి సంఘాల ప్రతినిధులు చెబుతున్నారు. వీలైనంత త్వరగా భవనాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, జేఎన్‌టీయూకు రెగ్యులర్ వీసీని నియమించాలని డిమాండ్ చేస్తున్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం



లీలా సాయికుమారి

ఖైరతాబాద్, సెప్టెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యమయ్యారు. ఖైరతాబాద్‌లో ఏఎస్ఐ శ్రీరాములు తెలిపిన వివరాల ప్రకారం... తూర్పుగోదావరి జిల్లాకు చెందిన దొడ్డి నూకరత్నం చింతలబస్తీ ప్రేం నగర్‌లో నివాసం ఉంటూ ప్రైవేట్‌గా ఉద్యోగం చేస్తుంది. అమెకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె ఇంటర్మీడియెట్ చదువుతుంది. ఈ నెల 20 తల్లి ఉద్యోగానికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే సరికి కుమార్తె దొడ్డి లీలా సాయికుమారి(19) కనిపించ లేదు. అన్ని చోట్లా వెదికినా ఆచూకీ లభించలేదు. తల్లి నూకరత్నం ఆదివారం ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

మరో ఘటనలో వృద్ధుడు



ఉప్పలయ్య

ఖైరతాబాద్ గాంధీనగర్‌కు చెందిన పల్లెపు ఉప్పలయ్య (80) భార్య, మనవరాలితో కలిసి ఉంటున్నాడు. ఈ నెల 19వ తేదీన సాయంత్రం 4 గంటలకు బయటకు వెళ్లిన ఉప్పలయ్య తిరిగి ఇంటికి రాలేదు. బంధువుల ఇళ్ల ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. ఉప్పలయ్య మనుమరాలు మౌనిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. రెండు కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ శ్రీరాములు తెలిపారు.